

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 24 సెప్టెంబర్ 2024 | 11పేజీలు



### ప్రజా సమస్యల పరిష్కారానికి
# ప్రత్యేక దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలి
- హాజరు కాని అధికారులపై చర్యలు తప్పవు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజావాణి సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ వాటిని పరిష్కారించే దిశగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, నిర్ణయం తీసుకునే దరఖాస్తులు ఉంటే వాటికి సంబంధించిన క్షేత్ర స్థాయి విచారణ త్వరితగతిన చేయాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణికి కలెక్టర్ హాజరై ప్రజల నుండి (మిగతా 2లో)

### కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలే కాదు
# ఒక అద్భుత ప్రాజెక్ట్

- మాజీ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్

**సూర్య జమ్మికుంట**

కాళేశ్వరం అంటే కేవలం మూడు బ్యారేజీలే కాదని అది ఒక అద్భుతమైన వ్యవస్థ ఉన్న ప్రాజెక్టు అని ప్రపంచంలోనే అనేక ప్రత్యేకతలు ఉన్న తెలంగాణ ప్రజల జీవిత ఆకాంక్ష అని మాజీ ఎంపీ, మాజీ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం జమ్మికుంటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడ ంతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం చేసి ఎన్నికల్లో గెలిచిందని (మిగతా 2లో)



### తాగునీటి కోసం
# మండల పరిషత్ ముందు ధర్నా

- పది రోజుల నుండి తాగునీరు రావడంలేదని ఆందోళన
- మిషన్ భగీరథ నీరు రాక ప్రజల అవస్థలు
- బీసీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ప్రజల అవస్థలు
- పట్టించుకోని అధికారులు

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలోని బీసీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో తాగునీటి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన మహిళలు సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సుమారు రెండు (మిగతా 2లో)






### గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదుదారులకు
# సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ పోలీసు అధికారులను (మిగతా 2లో)



## సమ్మిరెడ్డికి నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య జమ్మికుంట**

2లో



# తాగునీటి కోసం మండల పరిషత్ ముందు ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

గంటల పాటు భైఠయించి అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. గత పది రోజులుగా తాగునీటి కోసం అల్లాడుతున్నాం ఐదు నెలలుగా బోరు సమస్య ఉందని చెప్పిన పట్టించుకోవడం లేదు. ఐదు రోజులకొకసారి మిషన్ భగీరథ నీరు రావడంతో తీవ్ర నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో స్పెషలాఫీసర్ ఈవో కు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. మా సమస్యను పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి వెళ్ళేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు.మాకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను



వేడుకున్నా పరిష్కారం లభించకపోవడంతో మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వారు అన్నారు.అధికారులు స్పందించి డబల్ బెడ్ రూమ్ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

**- సమస్య పరిష్కారానికి కృషి.**

బీసీ కాలనీలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలో తాగునీటి సమస్యను తొందరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకొని కాలనీవాసులతో మాట్లాడి సమస్యను మిషన్ భగీరథ అధికారులకు వివరించారు. వెంటనే నీటి సమస్యను తీర్చాలని అధికారులను హెచ్చరించారు. సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య ను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# కాళేశ్వరం అంటే మూడు బ్యారేజీలే కాదు ఒక అద్భుత ప్రాజెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు గెలిచినా అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ అన్నారం సుందిళ్ల ప్రాజెక్టు లే అన్నట్లుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు విమర్శిస్తున్నారని లక్ష కోట్లు గోదావరి పాలయ్యాయని అసత్య ప్రచారం చేస్తున్నారని అన్నారు అయితే బహుళార్థక సాధక కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మించిన మూడు ప్రాజెక్టుల విలువ కేవలం 9459 కోట్లు మాత్రమే అని మిగతా 90 వేల కోట్లన్నీ కాలువలు సబ్ స్టేషన్ల సొరంగాలు రిజర్వాయర్ రూపంలో భద్రంగా ఉన్నాయని తెలిపారు ఇందులో కూడా కేవలం మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగినందుకే కాంగ్రెస్ నాయకులు గగోలు పెడుతున్నారని దేశవ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలతో ప్రధానమంత్రి ప్రారంభించిన అనేక ప్రాజెక్టులు కూలిపోతుండడం వారికి కనబడడం లేదా అని ప్రశ్నించారు ప్రకృతి వైపరీత్యం కారణంగా కుంగిన మేడిగడ్డ బ్యారేజ్ కి మరమ్మతులు చేయాల్సింది పోయి కేసీఆర్ ని విమర్శించడానికి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని ఆరోపించారు కాళేశ్వరం ప్రాజెక్టులో 1832 కిలోమీటర్ల కాలువలు సొరంగాలు ఉన్నాయని 1531 కిలోమీటర్ల గ్రావిటీ కాలువలు 203 కిలోమీటర్ల గ్రావిటీ టన్నెల్ 98 కిలోమీటర్ల ప్రెషర్ పైప్ లైన్స్ 22 భారీ లిఫ్టులు 400 కె వి సబ్ స్టేషన్లు 6 200 కేవీ సబ్ స్టేషన్లు 8 ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయని అన్నారు వీటి వల్లనే ప్రస్తుతం మల్లన్న సాగర్ రంగమ్మ సాగర్ నీటితో కళకళలాడుతున్నాయన్నారు కాంగ్రెస్ పార్టీ గుప్పెడు నీళ్ల కోసం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఆలోచిస్తే కేసీఆర్ బిందెడు నీళ్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాడని అందుకే ఖర్చు పెరిగింది అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించికేంద్ర జల శాఖ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నుండి తక్షణమే అనుమతి తీసుకొని మేడిగడ్డ బ్యారేజ్ కు రిపేర్లు చేయించాలని డిమాండ్ చేశారు

**రుణమాఫీ చేయాలి దళిత బంధు మంజూరు చేయాలి**

రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు హుజురాబాద్ నియోజకవర్గం లో 50 శాతం మందికి రుణమాఫీ అమలు కాలేదని ఏ ఊరికి వెళ్ళినా రైతులకు ఫిర్యాదు చేస్తున్నారని తక్షణమే రుణమాఫీ చేయాలని అలాగే అందరికీ రైతుబంధు డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు నియోజకవర్గంలో గత ప్రభుత్వం అమలు చేసిన దళిత బంధు పథకంలో రెండో విడత డబ్బులు తక్షణమే రిలీజ్ చేయాలని కౌశిక్ డిమాండ్ చేశారు లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బులు ఉన్నా కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని తక్షణమే మంజూరు చేయకపోతే జిల్లా కలెక్టరేట్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు హుజురాబాద్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు తో పాటు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పోషక ఆహారంపై ఎమ్మెల్యే అవగాహన సదస్సు

సూర్య శంకరపట్నం

మహిళలు సరైన పోషక పదార్థం తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని స్థానిక శాసనసభ్యుడు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలంలో కేశవపట్నం రైతువేదికలో సోమవారం ఈ సమావేశం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన తీసుకోవడానికి పోషక ఆహారం, బాలామృతం , ప్రతి ఒక్కరికి తెలవాల్సిన అవసరం ఉందని గర్భిణీ స్త్రీలు, బాలింతల పోషక ఆహారం, ఆరోగ్యలక్ష్మి పథకం, గురించి ఆయన వివరించారు అంగన్వాడి టీచర్లు సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు కరెంటు లేని స్కూల్ లలో ఈ వారం రోజులు



లోపు సమస్యను పరిష్కరిస్తామని తాసిల్దార్ బత్తుల భాస్కర్ కు ఆయన ఆదేశాలు జారీ చేశారు. అంగనవాడి స్కూల్ ల తాను ఫ్యాన్లను పంపిణీ చేస్తానని ఆయన అంగన్వాడి టీచర్లకు హామీ ఇచ్చారు. స్కూల్లలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ ఐసిడిఎస్ , సిడిపిఒ, ,ఎంపీవో ,ఏవో, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ లు మండల అధ్యక్షులు గోపగోని బసవయ్య గౌడ్, దేవాలయ చైర్మన్ ఉప్పుగల మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, నాయకులు బందారు తిరుపతి, మాజీ ఎంపిటిసి రహీముద్దీన్, మాజీ సర్పంచ్ పల్లెపాపరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగూరి సదానందం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొజ్జ చంద్రమౌళి, మైనార్టీ యూత్ అధ్యక్షుడు ఎండి షారుక్, మాజీ ఎంపిటిసి పంజాల తిరుపతి గౌడ్ , తుమ్మటి రాజిరెడ్డి,ఎగుర్ల ఎల్లయ్య, బందారి తిరుపతి, జిల్లా నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు గోట్టే మధు, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా పరిశుభ్రత కార్యక్రమం

సూర్య, రాయికల్

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా రాయికల్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో భూపతిపూర్ గ్రామంలో ప్యాక్స్ పరిసర ప్రాంతంను నాయకులు శుభ్రం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకుంటే,సీజనల్ వ్యాధులు దరిచేరవని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నవేని వేణు,ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి రాజశేఖర్,ఆకుల మహేష్ , ప్యాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యంరెడ్డి,కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళారపు లక్ష్మీనారాయణ,బూత్ అధ్యక్షులు మండల ప్రవీణ్, మంగళరపు రాము,ఏనుగంటి నాగరాజు, యిద్దం గంగారెడ్డి ,కార్యకర్తలు సంకోజీ మహేష్,కొమ్ముల వెంకట్ రెడ్డి,ఏలేటి రమేష్,గుండోజీ రాజేంద్ర ప్రసాద్,రవి,నాగెల్లి తిరుపతి,కంటే భూమేష్, బొడ్డుపెల్లి రాజేందర్,నరేందర్,చంద్ర ప్రకాష్,బంటి ,నేతుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# సమ్మిరెడ్డికి నివాళులు అర్పించిన శ్రీధర్ బాబు

సూర్య జమ్మికుంట



ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కి మంత్రి శ్రీధర్ బాబు నివాళులర్పించారు సమ్మిరెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో మంత్రి పాల్గొని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు వారికి ఎల్లవేళలా తాను అండగా ఉండాలని హామీ ఇచ్చారు మంత్రి వెంట మాజీ మంత్రి జీవన్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఇతర కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# గ్రీవెన్స్‌డేలో ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయం లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల ను తెలుసుకొన్నారు. సంబంధిత అధికారు లతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాద ులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశి ంచారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్ర జా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యా దగా మాట్లాడి వినతులు స్వీక రించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పంది ంచి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి)

వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి పలువురు జిల్లా స్థాయి అధికారులు సమయానికి హాజరు కాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్,హాజరు కాని అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 167 వినతులు వచ్చాయి. మరోవైపు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండలాల నాయబ్ తహాశీల్దార్లు, ఎంపీఓ లు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అక్రమ అరెస్టును ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

సూర్య -కోరుట్ల

రాష్ట్రంలో దిగజారిన వైద్య ఆరోగ్య పరిస్థితులపై త్రిసభ్య కమిటీలో భాగంగా తాటికొండ రాజయ్య అధ్యక్షతన హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని పలు ఆసుపత్రిలు సందర్శించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్న భాగంగా సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ని, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ని, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ని అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ ఒంటెద్దు పోకడకు నిదర్శనమని కోరుట్ల బి.ఆర్.ఎస్ నాయకులు పేర్కొన్నారు . ఆసుపత్రిని బీఆర్ఎస్ డాక్టర్ల బృందం సందర్శించడానికి వెళ్తే ఎందుకు అరెస్ట్ చేయించారో వివరణ ఇవ్వాలని తెలిపారు. ఇప్పటికే 10 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో బీఆర్ఎస్ నాయకు లను, కార్యకర్తలకు పలుమార్లు హౌస్ అరెస్టు అక్రమ అరెస్టులు చేసి రిమా ండ్ చేసారని ఇలాంటి అక్రమ అరెస్టులు హౌస్ అరెస్టులకు బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు ఎవరు కూడా భయపడరని ఎన్నో ఉద్యమాలు చేసి అరెస్టులకు గురై నతర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు చీటి వెంకట రావు, సింగిల్ విండో అధ్యక్షుడు బండి భూమయ్య, మాజీ సర్పంచులు దారిశెట్టి రాజేష్, వనతడుపుల అంజయ్య, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిడుగు సందయ్య, నూతిపెల్లి ముత్తయ్య, నాయకులు గడిగొప్పుల గోపాల్, ఫఇ , అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణాన్ని కాపాడడమే మన ప్రథమ విధి కావాలి

## - లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్

**సూర్య జగిత్యాల**



పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని జగిత్యాల జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లక్ష్మీపూర్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మీపూర్ లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛతా హీ సేవా అవగాహన ర్యాలీ గ్రామం లోని ప్రధాన దారుల వెంట తీయడం జరిగింది. ఆ తర్వాత గ్రామ పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ హరికృష్ణ, రీజనల్ అధికారి శ్రీనివాస్, ఎఫ్ ఐ దివ్యా వాణి,ప్రత్యేక అధికారి రవిబాబు, ఏపిఎం గంగాధర్, ఎఫ్ఎల్సీ మధుసూదన్, ఉపాధ్యాయురాలు సరోజిని,ఇతర ఉపాధ్యాయులు, సెక్రటరీ రాజేష్,సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తవ్వ, లావణ్య,వి.ఓ.ఎలు రాజ్యలక్ష్మి, భాగ్యలక్ష్మి, అంగన్ వాడి టీచర్లు జయప్రద, సునీత, మహిళ సంఘాల సభ్యులు,విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సర్దుబాటు జీవోపై పునరాలోచన చేయాలి

## - టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య

**సూర్య ఇబ్రహీంపట్నం**



విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరి అయింది కాదు తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగా జీవోను తెచ్చింది .ప్రభుత్వ విద్యాలయాల్లో బడుగు బలహీనవర్గాల. నిరుపేద విద్యార్థులు విద్యను అభ్యసిస్తా ఉన్నారు వారికి నాణ్యమైన విద్య అందాలంటే విద్యార్థుల సంఖ్య ఆధారంగా కాకుండా తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున నియమించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. నిన్న ప్రభుత్వం ఇచ్చిన జీవో ను తక్షణమే వెనక్కి తీసుకొని ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రభుత్వం కాపాడాల్సిన బాధ్యత ఉంది, మన ఊరు మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాల అనే పథకాలతో ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని మంచి లక్ష్యంతో ప్రభుత్వం కంకణం కట్టుకుంది ఇలాంటి సందర్భంలో అసంబద్ధ జీవోలు తెస్తూ గందరగోళానికి గురి చేయొద్దు అని కోరారు, విద్యార్థులకు పాఠశాలలో కనీస అవసరాలు అయినా తరగతి గదుల నిర్మాణం, తాగునీటి సౌకర్యం, డిజిటల్ తరగతుల బోధన , ప్రతి పాఠశాలకు ఉచిత కరెంటు సౌకర్యం, పారిశుద్ధ్య కార్మికుల నియామకం తదితర పథకాలతో అభివృద్ధి పథంలో విద్యారంగాన్ని తీసుకు వస్తున్న సందర్భంలో ఉపాధ్యాయుల సర్దుబాటు పేరుతో ఇతర ప్రాంతాలకు పంపినట్లయితే పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, నాణ్యమైన విద్య ఎలా అందుతుంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు మండల అధ్యక్షులు దస్తరి శివకృష్ణ నాయకులు ఇద్దరు తిరుపతి నాయక్ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలి

**సూర్య -కోరుట్ల**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లో గల ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు ప్రతిరోజు ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టినందున ప్రతిరోజు ప్రైమరీ హ అంబేద్కర్ నగర్ లో విద్యార్థిని విద్యార్థులందరికీ మధ్యాహ్న భోజనం నడిపిస్తున్న సందర్భంలో సోమవారం బలిజ రాజారెడ్డి సీనియర్ పాత్రికేయులు మొర్తాడ్ లక్ష్మీనారాయణ మూడవ వార్డు కౌన్సిలర్ భోజనానికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ అంబేద్కర్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ పేద కుటుంబంలో నుండి వచ్చిన వారు ఉంటారు రెక్క ఆడితే డొక్కాడని తల్లి దండ్రులు ఉంటారు కాబట్టి విద్యార్థిని విద్యార్థులు అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటూ భోజ న విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నాణ్యమైన వస్తువులతో పౌష్టికరమైన ఆహారంను అందించాలని అలాగే విద్యార్థిని విద్యార్థులందరికీ సరైన సమయంలో మంచి విద్యను అందిస్తూ వారికి క్రీడారంగంలో మంచి ప్రోత్సాహాన్ని అందించాలని తెలిపినారు. అలాగే పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను జువ్వాడి నర్సింగారావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలన్నీ పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తాము అని తెలిపినారు .ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు గంగ్ర మధుసూదన్ రావు, పాఠశాల టీచర్లు,మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు పాల్గొన్నారు.

# అతిగా మద్యం సేవించి వాహనం నడిపిన ఒకరికి 8 రోజుల జైలు శిక్ష

**సూర్య జగిత్యాల**

మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 8 రోజుల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ గంప కరుణాకర్ సోమవారం తీర్పు చెప్పారు. ట్రాఫిక్ ఎస్ఐ రామచంద్రం తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ జిల్లా పాత గూడూరు కు చెందిన కొరవెని పెద్దిరాజు అతిగా మద్యం సేవించి వాహనం నడిపినందుకు అతని పై కేసు నమోదుచేసి సంబంధిత కోర్టు లో హాజరు పరచగా న్యాయమూర్తి 8 రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్య వలన మీరే కాకుండా అవతలివారి ప్రాణాలు పోవటానికి కూడా భాద్యులు అవుతున్నారు. కావున మద్యం సేవించి వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్ఐ సూచించారు.

# వ్యవసాయ అతిథి మహిళా అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల టౌన్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల అగ్రికల్చర్ కళాశాల జగిత్యాల కోరుట్ల, అల్లమయ్యగుట్ట లో మహిళా అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని జగిత్యాల టిజిఎస్డబ్ల్యూఆర్ఏ ఇంచార్జి ప్రిన్సిపాల్ జి.శ్రీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏంటోమా లాజీ, జనటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్, హార్టికల్చర్, అగ్రోనమీ, అగ్రికల్చర్ ఎకనామిక్స్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ బోధించుటకు, అసోసియేట్ డీన్గా పనిచేయుటకు ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం అర్హత అనుభవం కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరన్నారు. అభ్యర్థులను డెమో కొరకు ఈ నెల 27 ఉదయం 10 గంటలకు కోరుట్లలోని అల్లమయ్య గుట్టలో గల కళాశాలలో రిపోర్టు చేయాలన్నారు. వివరాలకు సెల్: 8374000563, 8639365500 సంప్రదించాలన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల**




ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 56 ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

**సూర్య మేడిపల్లి**



మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఈ నెల 17నుండి అక్టోబర్2 గాంధీ జయంతి వరకు నిర్వహించే స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని డీ పీ ఈ పి పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. బాలురకు క్రికెట్ టోర్నమెంట్,బాలికలకు కోకో ఆటలు ఆడించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్ లు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య కోరుట్ల రూరల్**



లయన్స్ క్లబ్ ఆఫ్ అయిలాపూర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో ఐలాపూర్ గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వ్యక్తుల సమాచారం సేకరించి ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్, నిర్వహిస్తామని లయన్స్ ఆఫ్ అలాపూర్ సభ్యులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ అయిలాపూర్ అధ్యక్షులు నగునూరి గంగాధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దీకొండ రాజ నర్సయ్య గౌడ్, ట్రెజరర్, మాసుల అశోక్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు ఎన్ఆర్ఐ నిమిషకవి నవీన్,కటకం గణేష్ ,నాగ చంద్రప్రకాష్, విశాల్ తదితరులు ఉన్నారు.

# డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన సదస్సు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని ఎస్ ఎస్ వి డిగ్రీ కళాశాల లో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఐటీఎం బి స్కూల్ వారి ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ ఆవశ్యకతను, ఉద్యోగ అవకాశాలను, ఉద్యోగ సాధనకు కావాల్సిన స్కిల్స్ ని విద్యార్థులకు పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అందించారు. ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సెమినార్స్ అందించడం ద్వారా డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేయగానే వారి లక్ష్యం ఉద్యోగ సాధనపై ఉండాలని డాక్టర్ కృష్ణమోహన్రావు, ఐటీఎం బి స్కూల్ మేనేజర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్మీ అండ్ ఎస్ ఎస్ వి విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపల్ గోపు మునిందర్ రెడ్డి, మల్లికార్జున్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు

**సూర్య మంథని**

ప్రజా సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు సూచించారు. సోమవారం సిపిఎం మంథని శాఖ మహాసభ మంథని విద్యార్థి యువత కార్యాలయంలో నిర్వహించారు. శాఖ కార్యదర్శి బూడిద గణేష్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శాఖ మహాసభను ఉద్దేశించి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 మాసాలు గడుస్తున్నా ప్రజా సమస్యల పట్ల దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. సామాన్య



ప్రజలు, కార్మికులు, విద్యార్థులు, యువకులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పంట రుణాలు పూర్తిస్థాయిలో మాఫీ కాక రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని, గతంలో కౌలు రైతులకు రుణాల కోసం కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కౌలు రైతులను పట్టించుకోవడంలేదని విమర్శించారు. కార్మికులకు నెలల తరబడి జీతాలు అందక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక అవస్థలు పడుతున్నారని, ఉన్నత చదువులు చదివిన విద్యార్థులకు ఎలాంటి ఉద్యోగం, ఉపాధి అవకాశాలు లేక రోడ్లమీద తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి, పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, వేల్పుల సురేష్, బి. రవి, గొరెంకల సురేష్ మౌర్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నోబెల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



## - వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

ప్రజ్ఞా వికాస్ ట్రస్మ ఆధ్వర్యంలో హైదరాబాద్ ముచ్చింతల్ చిన్న జీయర్ స్వామి ఆశ్రమంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించబడిన వ్యాసరచన పోటీలో మండలం లోని పెద్దకలవల గ్రామం లోని నోబెల్ విద్యార్థులు పేగడ అక్షర చిత్రలేఖన పోటీలో, బి. హస్మిత జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామి చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. అనంతరం శ్రీ చిన్న జీయర్ స్వామి మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డను నవమాసాలు మోసి ఎన్నో కష్టాలను ఓర్చుకొని జన్మనిచ్చి ఓ కొత్త ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది, బిడ్డకు జన్మనిచ్చేటప్పుడు ప్రతి తల్లికి పునర్జన్మే అదే విధంగా మనం జన్మించినప్పటి నుండి మనం కడతేరే వరకు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సామాజిక జీవనం కొనసాగించాలని, మంచి సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర చాలా కీలకమైనది, ఎందుకంటే నేటి విద్యార్థులే భావి సమాజ నిర్మాతలు అలాంటి విద్యార్థులు చరవానీల వ్యాపకంలో పడిపోయి చెడు వ్యసనాలకు లోనవు తున్నా రని తెలిపారు. సమాజం ఎటువైపు ప్రయా ణిస్తుందో చూస్తే భయబ్రాంతులను కలిగిస్తుందని, దానికి తోడు తల్లిదండ్రులు తమ పిల్లల చెడు ప్రవర్తన లను చెడు అలవాట్లను గమనించకపోవడం తగిన మాటలతో మందలించకపోవడం వలనే వీటంతటికి కారణాలు అవుతున్నాయని అన్నారు. అద్భుత ప్రతిభతో రాణించిన అక్షర, హస్మితను నోబెల్ పాఠశాల చైర్మన్ ఎర్రోజు మోహన్ రాజా, ప్రిన్సిపల్ ప్రణీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# నాలుగు లెబర్ కోడ్‌లను రద్దు చెయ్యాలి

## - సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

2019లో వేతనాల కోడ్, 2020లో ఐఆర్ కోడ్, ఓఎస్‌హెచ్ కోడ్, సామాజిక భద్రతా కోడ్ నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిందని, వాటిని రద్దు చేయాలని సి ఐ టి యూ జిల్లా కార్యదర్శి సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. సిఐటియు పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా పెద్దపల్లి మండల పరిషత్ ముందు అమరవీరుల స్తూపం వద్ద బ్లాక్ డే నిర్వహించి , ప్ల కార్డ్స్ తో నిరసన తెలిపారు. .అనంతరం సిఐటియు జిల్లా




సహాయ కార్యదర్శి సిపెల్లి రవీందర్ మాట్లాడుతూ లేబర్ కోడ్లను తెచ్చి బిజెపి ప్రభుత్వం కార్మికవర్గ హక్కులను విదేశీ స్వదేశీ , పెట్టుబడిదారులకు కట్టబెట్టి కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టం చేసిందని అన్నారు. పార్లమెంట్లో ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపకుండా యాజమాన్యాలకు కొమ్ము కాస్తుందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ లేబర్ కోడ్లు రద్దు చేయాలని రెండుసార్లు దేశవ్యాప్త సమ్మెలు, సమరశీల ఉద్యమాలు జరిగినప్పటికీ బిజెపి ప్రభుత్వం లెక్క చేయలేదని విమర్శించారు. పూర్వ రంగంలో కార్మికవర్గ హక్కులకు ఉరి తాళ్ళుగా మారిన ఈ లేబర్ కోడ్లను దేశ వ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం వ్యతిరేకిస్తూ "బ్లాక్ డే" పాటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాకమిటీ సభ్యులు సామనపెల్లి వెంకటస్వామి,నాయకులు మాంకాలి సురేష్ ,బొంకురి సాగర్,కుక్క అన్వేష్,బొంకురి శంకర్, సలిగంటి రాజేందర్,కిరణ్,గౌరయ్య,కనుక లక్ష్మి, స్వప్న, లలిత,మమత తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ముందు అందరూ సమానమే

**సూర్య మంథని**



చట్టం ముందు అందరూ సమానమేనని తప్పు చేసిన వారు శిక్షార్హులు అవుతారని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఆయిల్ ప్రసాద్ అన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూ అక్రమ వసూళ్లకు పాల్పడిన వ్యక్తులు ఎంతటి వారైనా చట్టం శిక్షిస్తుందని, ఇనుముల సతీష్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాదన్న సంగతి గుర్తెరగాలన్నారు. మీరు ఆరోపణలు చేసినటువంటి వ్యక్తికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, ఇనుముల సతీష్ వ్యవహారం గురించి పార్టీ పెద్దలకు లేఖ రాయడం జరిగిందని, ఏ చర్య తీసుకోవాలనేది పార్టీ త్వరలోనే నిర్ణయిస్తుందన్నారు. ఆనాడు వామన్ రావు దంపతుల హత్య కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొన్న పుట్ట మధును పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదో బిఆంఎస్ పార్టీ నాయకులు తెలపాలని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో అనేక హత్యలకు, అక్రమ వాసుళ్లకు పాల్పడింది బిఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధు, వారి అనుచరులెనని వారు ఆరోపించారు. ఈ సమావేశంలో జనగామ నర్సింగరావు, నూకల బానయ్య, మంథని సత్యం, పోలు శివ, కుడుదుల వెంకన్న, ఎరుకల ప్రవీణ్, సాధుల శ్రీకాంత్, అజీమ్ ఖాన్, రాం రాజశేఖర్, ఎరుకల మధు, పెండ్రి ప్రభాకర్ రెడ్డి, రోడ్డా రాజేశ్వర్,తల్లపల్లి సత్యనారాయణ, జనగామ సదవళి, నరెడ్ల ఓదెలు, ఎరుకల సురేష్, మిట్ట సురేష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తో కలిసి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 27 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

# ఉష్ణోగ్రతలు పెరగడం వల్లనే ఆకు ఎండు తెగులు

## - కాల్వ శ్రీరాంపూర్ ఏవో నాగార్జున

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఒకేసారి ఉష్ణోగ్రతలు పెరగడం వల్లనే వరి పంటలో ఆకు ఎండు తెగులు సోకుతుందని కాల్వ శ్రీరాంపూర్ ఏవో నాగార్జున అన్నారు. సోమవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దంపేట్ గ్రామానికి చెందిన పింగిలి శ్రీనివాస్ రెడ్డి అనే రైతు వరి పంటను మండల వ్యవసాయ అధికారి నాగార్జున పరిశీలించారు. వరిశీలనలో భాగంగా వరికి అకు ఎండు తెగులు (బాక్టీరియా లీఫ్ బ్లైట్ BLB) గమనించటం జరిగిందని తెలిపారు. రైతులు ఒక ఎకరానికి 100 గ్రాములు ప్లాంటో మైసిన్ పిచికారి చేయాలని మరియు పాము పొడ తెగులుకు ఎకరానికి 400 %ఎశ్రీ% హెక్సాకెనజోల్ పిచికారి చేయాలన్నారు. ఒకవేళ తెగులు అధిక మోతాదులో ఉంటే ఎకరానికి 1000ml హెక్సాకెనజోల్ ఇసుకలో కలిపి చల్లాలని లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారి చేయాలని రైతులకు సూచించారు.

# ముగిసిన దుకాణ సముదాయాల వేలం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో నిర్మించిన 15 వాణిజ్య దుకాణ సముదా యాలకు సోమవారం వేలంపాట నిర్వ హించారు. రిజర్వేషన్ ప్రకారం దుకా ణాల కేటాయింపు అనంతరం ప్రాంతీయ ఉపసంచాలకులు పద్మావతి, జిల్లా మార్కె టింగ్ అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో 15 దుకాణాలకు వేలంపాట నిర్వహిం చగా గరిష్టంగా 26,250 కనిష్ట ధర రూ 19, 200/- అద్దకిరాయి బహిరం గ వేలంలో పలికింది. 15 వాణిజ్య దుకాణాలకు కలిపి నెలకు 3,52,900 రూపాయలు పెద్దపల్లి వ్యవసాయం మార్కెట్‌కు అద్దె రూపంలో రానుంది.

# ప్రభుత్వ ఐ టి ఐ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ పెద్దపల్లిలో మిగిలి ఉన్న సీట్ల కొరకు వాక్ ఇన్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిఐ ప్రిన్సిపల్ బుసరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 28-09-2024 ఉదయం 11.00 వరకు అభ్యర్థులు ఆన్ లైన్‌లో వెబ్ సైట్ (iti.telangana.gov.in) నందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ముందు విడుతలలో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఆప్షన్స్ ఎంచుకొని నేరుగా ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కళాశాలలో హాజరు కావాలని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అప్లికేషన్ ఫామ్, ఒరిజినల్ సర్టిఫికెట్‌తో 25 నుండి 28వ తేది వరకు ఉదయం 11 గంటల లోపు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సంప్రదించాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి కోరారు.

# బోగే రాజారాం సంతాప సభను విజయవంతం చేయండి

**సూర్య మంథని**

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు స్వర్గీయ బోగే రాజారాం మూడవ వర్ధంతి సభను ఈనెల 25న మంథని అంబేడ్కర్ భవనంలో జరుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం తెలిపారు. ఈ సంతాప కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు జేబీ రాజు, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ ఐలయ్య, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, తెలంగాణ పరిశ్రమల శాఖ డైరెక్టర్ వెంకయ్య లతో పాటు దళిత సంఘాల ఉద్యమకారులు హాజరవుతారని వారు తెలిపారు. కావున రాజారాం అభిమానులు అంబేద్కర్‌రిస్టులు, దళిత సంఘాల ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు.

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## - సిఐటియు సంఘర్షణ యాత్ర

**సూర్య, వీణవంక**

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భారతీయ న్యాయ సంహిత చట్టం 106(1) రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులకు రూ. 4500 జీవన భృతి సౌకర్యం కల్పించాలని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించి జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని జిల్లా వ్యాప్తంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో సంఘర్షణ యాత్ర చేపట్టడం జరిగింది. ఈ సంఘర్షణ యాత్ర సోమవారం వీణవంకలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ అసంఘటిత రోడ్డు రవాణా కార్మికులు ఎల్లప్పుడూ ప్రయాణికులను, వస్తువులను వివిధ గమ్యస్థానాలకు రవాణా చేయడానికి 24 గంటలు రోడ్లపై ఉంటున్నారని అన్నారు. భారతదేశంలో వ్యవసాయం తర్వాత అతిపెద్ద రంగం రవాణా రంగం, తీవ్రమైన వేడి, చలి, వర్షం వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకుని పనిచేస్తున్నారని, వీరి పని స్వభావం చాలా ప్రమాదకరమైనదని అన్నారు. ఈనెల 27 న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఉంటుందని, దీనికి జిల్లాలోని రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు పుణ్ణం రవి, ప్రధాన కార్యదర్శి చెలికాని శ్రీనివాస్, వీణవంక మండల సీఐటీయూ కన్వీనర్ పిల్లి రవి యాదవ్, కో కన్వీనర్ వెంకటేష్, నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇల్లు స్థలాలు కేటాయించాలి

## - తెలంగాణ ఉద్యమకారుల పోరం లీడర్ గీకురు రవీందర్

**సూర్య చిగురు మామిడి....**

చిగురుమామిడి మండల తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం తెలంగాణ ఉద్యమ కారుడు, చిగురుమామిడి మాజీ జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమము ఉవ్వెత్తున ఎగిసి పడడానికి తెలంగాణ అమరవీరులు, ఉద్యమ కారులు అగ్ర పథాన



నిలిచారన్నారు. వారి పోరాటాల కు గుర్తింపుగా, తెలంగాణ ఆత్మ గౌరవాన్ని ప్రతిబింబించే విధంగా ప్రభుత్వాలు ప్రధాన్యతనివ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు గుర్పింపునిస్తామని, వారి సంక్షేమం కోసం పథకాలు వర్తింప జేస్తామని హామీ ఇవ్వడం ఆహ్వానిస్తున్నామన్నారు. ఉద్యమ కారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయములో పూర్తి న్యాయం జరుగుతుందనే సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటించారు. ఈనెల 27న హైద్రాబాద్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు గూడెపు చిన్న సాయిలు, శ్రావణ్ రెడ్డి, బాబు, మామిడి మొగిలి, భూమ సదానందం, తాటిపల్లి శంకరయ్య, బొజ్జ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జమిలి ఎన్నికల ఆలోచన భారతదేశ ఐక్యత రాష్ట్రాలపై దాడి చేయడమే

## - కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయిని వంశీకృష్ణ

**సూర్య చిగురుమామిడి**

దేశ వ్యాప్తంగా ఒకే ఎన్నిక నిర్వహించేందుకు బీజేపీ ప్రభుత్వం ఎంతో ఆసక్తి చూపిస్తోందని ఈ క్రమంలోనే జమిలీ ఎన్నికల నిర్వహణ అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో 8 మంది సభ్యుల కమిటీని కూడా నియమించి తాజాగా కమిటీలోని సభ్యుల పేర్లను కూడా వెల్లడించిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయిని వంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ పలు అనుమానాలను వ్యక్తం చేశారు. జమిలీ ఎన్నికల ఆలోచన అనేది భారత దేశ ఐక్యత, రాష్ట్రాలపై దాడి చేయడమేనని మండిపడ్డారు. ముఖ్యంగా రామ్‌నాథ్ కోవింద్ కమిటీని ఏర్పాటు చేయడంలో చూపించిన వేగం ఆ కమిటీకి ఇచ్చిన సూచనలు చూస్తుంటే అనుమానం కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ తరఫున సందేహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆ కమిటీలో ఉండేందుకు తమ పార్టీ దేశంలోని



వివిధ రాజకీయ పార్టీలు నిరాకరించినట్లు స్పష్టం పేర్కొన్నాయన్నారు. వీటికి తోడు ఆ కమిటీకి సూచించిన నియమ నిబంధనలను చూస్తే కమిటీ ఇవ్వాల్సిన సిఫార్సులను కూడా ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తోందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. అందుకే ఆ జమిలి ఎన్నికల కమిటీలో ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ, దేశంలోని వివిధ ప్రాంతీయ పార్టీలతో పాటు జాతీయ హెూదా ఉన్న పార్టీలు కూడా జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయన్నారు.

# గురుకుల పని వేళలు మార్చాలి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు సమస్యల నివేదన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గురుకుల ఉపాధ్యాయుల పని వేళలు మార్చాలని టీఎస్ యుటిఎఫ్ – టేమ్రిస్ బాధ్యులు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణని కలిసి మెమోరాండం అందజేశారు. ముఖ్యంగా పాఠశాలల పని వేళల్లో మార్పు చేయాలని, నైట్ స్టడీ అవర్స్ అనంతరం రాత్రి 9 గంటలకు ఇళ్లకు వెళ్లిందుకై మహిళా ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలని, 010 పద్దు కింద జీతాలు ఇవ్వాలని పలు సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో పరిష్కారం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్, టెమ్రీస్ రాష్ట్ర కార్యదర్శి భూపేందర్ కౌర్ ఎమ్మెల్యేకు విన్నవించగా సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జావేద్, టెమ్రీస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు స్వామి, కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్, చిరంజీవి ఉన్నారు.

# ఆవాల మనెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పాడి, కార్పొరేషన్ చైర్మన్లు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కొండపాక మాజీ ఎంపిటిసి సభ్యురాలు ఆవాల మన్నెమ్మ పరమపదించిన సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట మాజీ శాసనమండలి సభ్యులు నారదాసు లక్ష్మణ రావు, మాజీ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బండ శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ ఆమె భౌతికకాయాన్ని వైద్య కళాశాలకు ఇవ్వడాన్ని కుటుంబ సభ్యులను అభినందించారు. సమాజంలో ఇలాంటి ఘటనలు చాలా అరుదుగా ఉంటాయని, ఈ ప్రాంతంలో నూతన ఒరవడిని ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే వెంట వీణవంక మండల ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, మాజీ చైర్మన్ పోడేటి రామస్వామి, మాజీ ఎంపీపీ చుక్క రంజీత్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ సామ్రాజ్యం యువజన నాయకులు జెకె. అఖిల్, జానీ తదితరులు ఉన్నారు.

# ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం విరాళాలు

**సూర్య, కరీంనగర్ టౌన్**




కరీంనగర్ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం కరీంనగర్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం అధ్యక్షులు అనువోజు వెంకటేశం పిలుపుమేరకు కరీంనగర్లో ఖమ్మం జిల్లా వరద బాధితుల కోసం డప్పు సప్పులతో పాటలతో కళాకారుల ఆటపాటలతో విరాళాలను సేకరించిన జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి జలపతి, ఉపాధ్యక్షులు మునిగంటి సతీష్, ప్రధాన కార్యదర్శి డోలక్ రాజు, కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గజ్జల వినోద, వరాల వెంకన్న, గోలాడ సత్యం, న్యాలం రఘురాం గౌడ్, మచ్చ బాబు, బండారి శంకర్, ఉప్పు ఆదిత్య మచ్చ మహేష్, ఎండి అలీమ్, గోనెల సమ్మన్న, మధు, కుమార్ చందు, మడ్డి రవిచందర్ కళాకారులు పాల్గొన్నారు.

# 17వ వార్డులో కల్వర్టు నిర్మాణ పనులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని మామిండ్ల వాడలో గల 17వ వార్డు లో కల్వర్టు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించినట్లు వార్డు కౌన్సిలర్ ఉజ్మా నూరిన్ తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో రోడ్డు కల్వర్టు లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని, ప్రజల సమస్యలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకొని రాగా 7 లక్షల రూపాయలు మంజూరు చేశాడని అన్నారు. కాగా నిర్మాణ పనులను మున్సిపల్ డిఈ రవీందర్ నాథ్, ఏఈ సాంబరాజులు సందర్శించి పరిశీలించారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వంద రోజుల వికసిత్ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు విజయ్, శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రస్తుత రసాయనిక వ్యవసాయ పరిస్థితులు, సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను వివరించారు. వరి, ప్రత్తి పంటలలో వస్తున్న చీడపీడలు, తెగుళ్ళ వాటి యాజమాన్య పద్ధతులు తెలుసుకుంటే ప్రయోజనం అని అన్నారు. తదుపరి రైతుల యొక్క పంట క్షేత్రాలను సందర్శించి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏఈవో నిఖిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ పాలకవర్గలను రద్దు చేయాలి.. లేకపోతే మూకుమ్మడి రాజీనామాలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కార్యకర్తలకు కాకుండా నిన్న మొన్న పార్టీలో చేరిన వారికి మార్కెట్ కమిటీలలో అవకాశమివ్వడం సరికాదని ఇప్పటికైనా ప్రకటించిన కమిటీలను రద్దుచేసి మండల కమిటీ నిర్ణయం మేరకు పదవులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిష్టానాన్ని కోరారు. గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ మార్కెట్ కమిటీల నియామకాలపై ఆ పార్టీ నాయకుల నుండి విమర్శలు వెల్లువెత్తాయి. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ 20 ఏళ్లుగా పార్టీ కోసం ఏ పదవి ఆశించకుండా అంకితభావం తో కార్యకర్తల పని చేస్తూ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎన్నో అవమానాలు భరించామని కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశపడ్డ నిరాశే మిగిలిందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టి నిన్న మొన్న బిఆర్ఎస్ పార్టీ నుండి వలస వాదులకు మార్కెట్ కమిటీలలో స్థానం కల్పించడం సరికాదన్నారు. ఇప్పటికైనా అధిష్టానం పునర్ ఆలోచన చేసి స్వచ్ఛమైన కార్యకర్తలకు పదవులు కేటాయించాలని వారి డిమాండ్ చేశారు. లేకుంటే తాము పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. అధిష్టానాన్ని డిమాండ్ చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నిమ్మల తిరుపతి గౌడ్, ఓరుగంటి నరసింహులు చత్రబోయిన బాలయ్య, చికోటి నరసయ్య, మిద్దె సత్యం, ఎడబోయిన రాజు, పిట్ల నర్సింలు, బత్తిని నరసింహులు, ధ్యాన బోయిన బాలకిషన్, పెద్దిగారి శ్రీనివాస్, పెరుమళ్ళ రాజశేఖర్, ఒడిసెల బాలయ్య, లచ్చగారి నరేష్, కేసుగాని శరత్ తదితరులు ఉన్నారు.



# రేషన్ డీలర్‌ల అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బి వై నగర్ సీఐటీయూ కార్యాలయంలో సోమవారం డివై ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని సిరిసిల్ల డివిజన్లో 7మండలలో 58చౌక దారుల దుకాణల డీలర్ల నియామక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై అభ్యర్థుల చేస్తున్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ స్పందించా లని డిమాండ్ చేశారు. 58 డీలర్ల షాప్‌లకు 830 మంది దరఖాస్తులు రాగా ఈ నెల 15 వ తేదిన పరీక్ష నిర్వహించారు.దీనికి సంబంధించిన ఫలితాల జాబితాను విడుదల చేయకుండానే కొందరిని ఇంటర్యూలకు పిలవడం అనుమా నలకు తావిస్తుందని,పరీక్ష విధానంలో బబ్లింగ్ విధానం లేకపోవడం,సరైనా జవాబుకు తప్పు ఒప్పు గుర్తులను సరైన పద్ధతిలో పెట్టకపోవడం అనుమానాలకు కారణమని అన్నారు.డీలర్ ఉద్యోగాలను అమ్ముకున్నారని ఆరోపణలను అభ్యర్థుల నుండి పెద్దేత్తున వస్తున్నాయని, స్వయంగా అభ్యర్థులే ఆర్డీవో కార్యాలయం ముందు నిరసనకు దిగిన విషయం తెలిసిందేనని అన్నారు.జిల్లా కలెక్టర్,పౌర సరఫరాల శాఖ మంత్రి స్పందించి జిల్లాలో జరిగిన నియామక ప్రక్రియపై సమగ్ర విచారణ జరిపించాలని, నియామక ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే అభ్యర్థులతో కలిసి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి డివైఎఫ్ఐ కార్యచరణ రూపొందిస్తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దొంతుల మహేష్,జిల్లా నాయకులు నాగరాజు,అనిల్,పడిగే మహేష్, దినకర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ ఛైర్మన్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**





సిరిసిల్ల మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియ మితులైన వెలుమల స్వరూప తిరుపతిరెడ్డి డైరెక్టర్‌గా నియమితులైన ఎండి కాజా మోయి నదిన్లను కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. సోమవారం చైర్మన్, డైరెక్టర్ ఇంటికి వెల్లిన నాయకులు నూతన మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులు అవడం పట్ల శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండి సలీం,ఎండి ఆయూబ్ ఖాన్,తౌటమ్ శ్రీనివాస్,ఫర్వేజ్, ఎండి సల్మాన్, కల్లపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపాలనను అపహాస్యం చేస్తున్న బిఆర్ఎస్

**సూర్య సిరిసిల్ల టౌన్**




గడిచిన 10 సంవత్సరాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలను పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వ నాయకులు,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను వక్రీకరిస్తూ మాట్లాడడం సిగ్గుచేటని అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్ ఆరోపించారు. సోమవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కత్తెర దేవదాసు మాట్లాడుతూ గడచిన పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలను పట్టించుకో లేదని ఆరోపించారు. పనికిరాని కేసులు పెట్టి నాయకులను నానా ఇబ్బందులకు గురి చేశారని,అలాంటి నాయకులు ప్రజాపాలనను వక్రీకరిస్తున్నారని అన్నారు.నేరెళ్ల ఘటన అత్యంత కిరాతకమైనదని అనేకమందిపై కేసులు పెట్టి జైలు పాలు చేశారని కత్తెర దేవాస్ గుర్తు చేశారు.గత బిఆర్ ఎస్ పాలనలో అవుట్ సోర్సింగ్,డీలర్ల నియామకం చేపట్టలేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడితే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు.రేషన్ దుకాణాల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు జరగలేదని, అర్హులకు మాత్రమే దుకాణాలు కేటాయించడం జరుగుతుందని దీనిపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కత్తెర దేవదాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు నేదురి లక్ష్మణ్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గడ్డం కిరణ్,కొమ్ము రవి, బట్టు సురేందర్, వెంకటేష్, కొమ్ము త్యాగరాజు,బొడ్డు రాజు,గడ్డం హనుమంతు,ఆకునూరి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల పురపాలక ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ

**సూర్య సిరిసిల్ల టౌన్**



దేశ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవలో భాగంగా సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు.సిరిసిల్ల తంగళ్ళపల్లి బ్రిడ్జి వద్ద ఇటీవల నిమర్జనం నిర్వహించిన ప్రాంతంలో మాస్ క్లీనింగ్ చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని సిరిసిల్ల పురపాలక సంఘం ద్వారా స్వచ్ఛతా హి సేవలో పొందుపరిచిన అన్ని రకాల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.దీనిలో భాగంగా సోమవారం వినాయక నిమర్జనం పూర్తయిన ప్రాంతంలో శ్రమదానం ద్వారా చెత్తను తొలగించడం జరిగిందన్నారు.అనంతరం మున్సిపల్ సిబ్బందిచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేపట్టారు.ప్రజలంతా స్వచ్ఛత వైపు పయనించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,అంజగౌడ్ మున్సిపల్ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్స్,మెప్మా సిబ్బంది,వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## అలుగు దుంకే చోటే చెత్త

**- డంపింగ్ యార్డ్ నిర్వహణ కరువు - కుక్కలు, పందుల స్వైర విహారం**

**సూర్య,ఎల్లారెడ్డిపేట**



చెరువు నిండి మత్తడి దూకు తున్న నీటి అందాలను చూసేందుకు వస్తున్న జనానికి డంపింగ్ నుంచి వచ్చే దుర్వాసన భరించలేక అసహనం వ్యక్తం చేస్తు న్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని గిద్ద చెరువు కట్ట కింద డంపింగ్ యార్డ్ నిర్మించారు. నిర్మించిన డంపింగ్ యార్డ్‌లో చెత్తను వేయకుండా మత్తడి దిగువన అలుగులు పారుతున్న చోటును ఆనుకుని చెత్త వేయడంతో అదే అలుగులో చిత్త కొట్టుకపోయి నిరంత కలుషితమ వుతున్నది. అలాగే మిగిలిన చెత్తలో పందులు, కుక్కలు చిందర వందరగా చేయడంతో పాటు అటుగా వెళ్లే రైతులపై కుక్కలు దాడికి వస్తున్నట్లు చెప్తున్నారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ లోపించి డంపింగ్ యార్డ్‌చోట, దంపు చోట పోసేసరికి రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అలుగును ఆనుకొని ఉన్న చెత్తను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మస్జిద్‌లో చోరీ

**సూర్య, ఎల్లారెడ్డి పేట**

ఎల్లారెడ్డిపేట గ్రామ పంచాయతీ సమీపంలోని జామె మస్జిద్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మస్జిద్‌లో ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రార్థన లు ముగించుకొని మత గురువు మస్జిద్ గేట్‌కి తాళం వేసి ఇంటికి వెళ్ళాడు. సోమవారం ఉదయం 5 గంటలకు పార్థన కోసం మస్జిద్ గేటు తెరచి చూసే సరికి మస్జిద్ లోపల ఆరు గల్లా పెట్టెలు దొంగ లించబడ్డాయని తెలిసి కంగుతిన్నాడు. ఈ విషయాన్ని వెంటనే మస్జిద్ మత పెద్ద జహంగీర్ కి జరిగిన విషయాన్ని తెలుపగా మస్జిద్ కమిటీ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలోని ధర్మారం గ్రామంలో సోమవారం కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు గణన అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మజీద్ మాట్లాడుతూ పశువుల దారుల కోసం ఉచితంగా నిర్వహించే పశువైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు ఈ పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి చికిత్సలు 43, దూడలకు నట్టల నివారణ 12 సాధారణ చికిత్సలు 20 నిర్వహించినట్లు పశు వైద్య శిబిరంలో పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరీ చైర్మన్ అసరి ఎల్లయ్య,బి ఎఫ్ సూపర్ వైజర్ రాములు,కరీంనగర్ డైరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి నక్క పర్శరాములు,డైరెక్టర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేకుంటే ఈ నెల 26న సిరిసిల్లలో విద్యార్థులతో మహా ధర్నా చేపడతామని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.బి ఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పెండింగులో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని చేనేత విగ్రహం దగ్గర వేల మంది విద్యార్థులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.విద్యార్థుల సత్తా ఏంటో చూపిస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా విద్యార్థుల సమస్యలపైన ఇంతవరకు నోరు మెదపక పోవడం చాలా దురదృష్టమని ఎలక్షన్లో హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ ను పూర్తిస్థాయిలో విడుదల చేస్తామని,గద్దెనెక్కి ఇప్పుడు విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు కోడం వెంకటేష్,సాయి, శ్రీను, అరవింద్, రోహిత్,గణేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులకు మాత్రమే రేషన్ దుకాణాలను కేటాయించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల డివిజన్లో రేషన్ డీలర్ల నియామకంలో జరిగిన అవకత వకలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని అర్హులకు మాత్రమే రేషన్ దుకాణాలు అందేలా చూడాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. సిరిసిల్ల డివిజన్లో రేషన్ దుకాణాల కేటాయింపులు జరిగిన అవకతవకలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని దివ్యంగుల సంక్షేమ సంఘం,మాజీ రేషన్ డీలర్లు డిమాండ్ చేశారు.సోమవారం సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వేరువేరుగా నిరసన వ్యక్తం చేశారు.దివ్యాంగులకు కేటాయించిన రేషన్ దుకాణాల్లో చేతివాటం జరిగిందని అన్నారు. తమకు కేటాయించిన దుకాణాలను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు.దివ్యాంగులను మోసం చేయవద్దని ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని దివ్యాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చందర్ రావు డిమాండ్ చేశారు.మరోవైపు ఇన్నాళ్లుగా సొసైటీల ద్వారా కొనసాగుతున్న రేషన్ దుకాణాలను తిరిగి వారికే కేటాయించాలని మాజీ రేషన్ డీలర్లు ప్రభుత్వాన్ని కోరారు.

## ఎస్సైని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బి.రామ్మోహన్ ను మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గజాభీంకర్ రాజన్న ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్సై ని కలిసిన వారిలో పిఎసిఎస్ చైర్మన్ బండి దేవదాస్ గౌడ్,మాజీ సర్పంచులు మాట్ల మధు, కొయ్యడ రమేష్,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరించి దొంగతనానికి పాల్పడిన వ్యక్తుల అరెస్ట్

## - మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు

**సూర్య ఇబ్రహీంపట్నం**

వ్యక్తిని బెదిరించి దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మెట్ పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు తెలిపారు.సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం అర్థ రాత్రి ఆర్మూర్ వైపు నుండి ఒక మొక్కలలోడుతో ఉన్న ఐచర్ వ్యాన్ డ్రైవర్ ఉప్పులూరు గ్రామానికి చెందిన సుధాగోని గంగాధర్ గౌడ్ తన మొక్కలను బండలింగాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఆపుకొని మూత్రవిసర్జన చేయుచుండగా ముగ్గురు వ్యక్తులు తన వద్దకు వచ్చి అగ్గిపెట్టె ఉన్నదా అని అడిగి అతని వద్ద ఉన్న డీజిల్ కొరకు ఉంచబడిన డబ్బులు 5000 రూపాయలు, సెల్ ఫోన్ లాక్కొని వెళ్ళారు.అతను ఇబ్రహీంపట్నం పిఎస్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పారిపోయిన దొంగల గురించి నేను సీఐ మెట్పల్లి నిరంజన్ రెడ్డిని,ఇబ్రహీంపట్నం ఎస్సై మల్లాపూర్ ఎస్సై అనిల్,కిరణ్ కుమార్ లను మూడు బృందాలుగా ఏర్పాటు చేసి పారిపోయిన



దొంగల గురించి పంపగా వారు దొంగల గురించి తిరుగుతుండగా సోమవారం ఇబ్రహీంపట్నం ఎక్స్ రోడ్ వద్ద ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు ఉండగా మెట్పల్లి సిఐ వారిని పట్టుకుని విచారించగా వారు వ్యాన్ డ్రైవర్లు కొట్టి ఫోన్ నో డబ్బులను బలవంతంగా తీసుకొని పారిపోయినామని తెలిపినారు. వారి వివరములు ఏనుగు వంశీ, మేడిపల్లి గ్రామం,బైండ్ల వేణు మతం వాడ మెట్పల్లి , కైరా వెంకటేష్ అలియాస్ రవి గౌడ్ బండలింగాపూర్ గ్రామం అని తెలిపినారు. వారి వద్ద ఉన్న డబ్బులను సెల్ఫోన్లను చూపించగా సిఐ వారిని అదుపులోనికి తీసుకొని వారు వచ్చిన బైకు తనిఖీ చేయగా వారి వద్ద గల పల్సర్ బైక్ కవర్లో ఒక గంజాయి ఉన్న ప్యాకెట్ అందాద 200 గ్రాముల దానిని స్వాధీన పరచుకొని పంచుల సమక్షంలో బైకు, డబ్బులను, సెల్ఫోన్లను గంజాయిని తీసుకొని నేరస్తులను ఆధీనంలోకి తీసుకొని వారిని తదుపరి చర్య నిమిత్తం అరెస్టు చేసి రిమాండ్కు తరలిస్తున్నాము అని అన్నారు.నేరస్తులను 48 గంటలలో పట్టుకున్న సీఐ నిరంజన్ రెడ్డి ఎస్ఐ అనిల్,కిరణ్ కుమార్ లను, పోలీస్ సిబ్బంది గంగారాం, చైతన్య లను నేను అభినందిస్తున్నాను. ఇక నుండి ఎవరైనా రోడ్ల పైన వాహనాలను ఆపి ఎలాంటి చర్యలకు పాల్పడిన మరియు గంజాయి అమ్మిన కొన్న తాగిన మెట్పల్లి సబ్ డివిజన్లో ఎవరైనా పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఇటువంటి వాటి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని డీఎస్పీ తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలి

## - కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజావాణి దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టేరేట్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.ప్రజావాణిలో మొత్తం267 వినతులు



వచ్చాయిని అన్నారు. నేడు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. రోజురోజుకూ చిన్నారులపై వీధి కుక్కలు, కోతుల దాడులు పెరుగుతున్నందున.. మంగళవారం జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయా మండలాల ప్రత్యేక అధికారులకు కలెక్టర్ సూచించారు. వెటర్నరీ సిబ్బందితో కలిసి పాఠశాలలకు వెళ్లి దాడులకు గురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలాల అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 వేల మంది విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ చేస్తున్నామని.. అధికారులు క్షేత్రస్థాయిలో వాటి నాణ్యత పరిశీలించి, అందరికీ అందాయో లేదో వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆదేశించారు. 2023 జూన్ నాటికి ధరణిలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

# నూక పల్లి డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ సమీక్ష

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా నూకపల్లి డబల్ బెడ్ రూమ్ 4520 నిర్మించిన గృహములలో 30 కోట్లతో నడుచుచున్న వివిధ అభివృద్ధి పనులను హౌసింగ్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, విద్యుత్ శక్తి, మున్సిపల్ రెవెన్యూ అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించినారు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ తో చేపట్టబడే మురికికాలువల నిర్మాణం, సీవరేజ్ పైప్ లైన్ లు సెప్టిక్ ట్యాంక్ పనులు, ప్యానెల్ బోర్డు ఫిక్సింగ్ పనులు ప్రారంభించబడి 10% వరకు పనులు పూర్తయినవని పంచాయతీరాజ్ ఇ.ఇ వివరించగా ఇట్టి పనులను వేగవంతం చేసి ప్రతిరోజు ప్రతి పని జరిగేటట్లు కాంట్రాక్టర్ ను



వేగపరచవలెనని ఆదేశించినారు. విద్యుత్ శక్తి పనులు పోల్స్ 100% వేయడం జరిగింది. బ్యాలెన్స్ 2 ట్రాన్స్ఫార్మర్ బిగించినచో 100% పనులు పూర్తి చేయబడునని విద్యుత్ శక్తి డి.ఈ తెలిపినారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పైప్ లైన్లు పనులు పూర్తి అయినవి చాంబర్స్ పని ప్రగతిలో కలవు అక్టోబర్ 2 వారంలో ట్రయల్ రన్ చేసి ప్రతి ఇంటికి నీటిసరఫరా చేయబడునని సంబంధిత ఈ.ఈ గారు తెలిపినారు. తదుపరి ఇందిరమ్మ కాలనీలో జంగిల్ క్లియరెన్స్ 7 రోజులలో చేయవలెనని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించినారు. తదుపరి మిగిలిన లబ్ధిదారుల ఎంపికకు మీ సేవ ద్వారా వచ్చిన అప్లికేషన్లు 915 వరకు వచ్చినవి తహశీల్దార్ అర్బన్ చెప్పగా వాటిని పరిశీలన జిల్లా అధికారులచే అర్హత,అనర్హత అర్జిలను వెరిఫై చేయుటకు టీంలను ఏర్పాటు చేయవలెనని తహశీల్దార్ ను ఆదేశించినారు. ఇట్టి సమీక్షా సమావేశంలో ఈ.ఈ. లు రెహమాన్, శేఖర్ రెడ్డి డి.ఈ లు రాజేశ్వర్, జలంధర్, గంగారం, కమిషనర్ సమ్మయ్య తహశీల్దార్ లు రామ్మోహన్ రావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వృద్ధుల వికలాంగుల ఆశ్రమం, స్వాదార్ హెూమ్ ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమము, స్వాదార్ హెూమ్ ను సందర్శించారు. వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులు మరియు వికలాంగులతో కలిసి ముచ్చటించారు. వృద్ధులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు.స్వాదార్ హెూమ్ లో ఉన్న వారితో మాట్లాడుతూ యవ్వనంలో ఆకర్షణ కు లోనై దానిని ప్రేమ గా భావించి కష్టపడి చదు విస్తున్న



తల్లి తండ్రుల ను ఇబ్బందులకు గురిచేసి బంగారు భవిష్యత్తును పాడు చేసుకో వద్దని సూచించారు.విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని అలా తెలియజేయకుండా ఉంటే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా వృద్ధుల, వికలాంగుల ఆశ్రమంలో, స్వాధార్ హెూమ్ లో పండ్ల పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, వృద్ధాశ్రమము, స్వాధార్ హెూం సిబ్బంది పాల్గొన్నారు.

## పాపం...తాగునీటి కోసం కోతి కష్టాలు

**సూర్య సెంటినరీ కాలనీ**

అడవిలో కోతులు తగ్గాయి. జనావాసాల్లో కోతులు తిరుగుతున్నాయి. పట్టణాలు, పల్లెలు అని తేడా లేకుండా ఎక్కడ చూసినా కోతులు కానవస్తున్నాయి. త్రాగునీటి ఎద్దడి కోసం ఒక కోతి డ్రమ్ము లో నీటిని తాగడానికి ప్రయత్నం చేస్తుండగా సూర్య కు చిక్కిన ఫోటో ఇది.



# పంచాయితీ కార్యదర్శులతో ఎమ్మెల్యే రహస్య సమావేశం

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రహస్య సమావేశం ఏర్పాటు జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు , ఎంపీఓ తో ఈ సమావేశం జరిగినట్లు తెలిసింది ప్రధానంగా జీతభత్యాల గురించి, నూతన ట్రాక్టర్ల గురించి, తదితర సమస్యలపై చర్చ జరిగినట్లు తెలిసింది, ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ మలేరియా జ్వరాలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులను ఎమ్మెల్యే సత్యనారాయణ సూచించినట్లు తెలిసింది రానున్న దసరా పండగ లోపు గ్రామంలో ఇంటి పన్ను నల్ల బిల్లు వసూలుచేసి గ్రామం అభివృద్ధికే ఉపయోగించాలన్నె కార్యదర్శి తో ఎమ్మెల్యే వివరించినట్లు తెలిసింది గ్రామాల్లో లైట్లు శానిటైజింగ్ వర్క్స్ తదితర సమస్యలపై చర్చించినట్లు సమాచారం.




# విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**పెద్దపల్లి**

◆ రామగుండం ◆ ధర్మారం

◆ పాలకుర్తి ◆ అంతర్గాం

**సిరిసిల్ల**

◆ వేములవాడ టౌన్ ◆ వేములవాడ రూరల్ ◆ వీర్నపల్లి

**కరీంనగర్**

◆ గంగాధర ◆ రామడుగు

**జగిత్యాల**

◆ వెల్గటూర్ ◆ సారంగాపూర్

◆ జగిత్యాల రూరల్ ◆ మెట్‌పల్లి రూరల్ ◆ బుగ్గారం

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి,
2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400

# సింగరేణి సంస్థ వాస్తవ లాభాలపై శ్వేతా పత్రం విడుదల చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలపై శ్వేతా పత్రం విడుదల చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. అడ్రియాల గనిపై ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ కు అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ రూ.1000 కోట్ల కుంభకోణంపై సీబీఐ ద్వారా విచారణ జరిపించి బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. 2023 24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన రూ.37వేల కోట్లు అని సింగరేణి యాజమాన్యం ప్రకటించిందని, వాస్తవ లాభాలపైన 33 శాతం చెల్లిస్తామని 16.9శాతం చెల్లించి వాస్తవ లాభాలను పంపిణీ చేయుటలో వైఫల్యం చెందిన సింగరేణి యాజమాన్యం,గుర్తింపుప్రాతినిధ్య,సంఘాలు సింగరేణి కార్మికుల శ్రమను ఆర్థిక దోపిడీ చేయడం సరియైన విధానం కాదని అన్నారు. అంకెల గారడి లెక్కలతో నిధులను మళ్లించడం కార్మికులకు ఆర్థిక నష్టం చేయడం సరైన విధానం కాదని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నికర లాభాలు రూ.4701 కోట్ల పైన 33 శాతం రూ.796 కోట్లు ఇస్తున్నామని అసత్య ప్రచారం చేయడం మానుకోవాలని తెలిపారు. వాస్తవ లాభాలపై 33 శాతం వాటా పంపిణీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 26వ తేదీన జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఏరియా కార్యదర్శి రౌతు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ పొన్నమనేని వేణుగోపాలరావు, కేంద్ర కార్యదర్శి మాదాసి రవీందర్, ఫిట్ కార్యదర్శి పాక కృష్ణ, సహాయ కార్యదర్శి కందుల మహేష్, మినుగు సంతోష్, కుమార్, అంకటి వెంకట సాయి, బైరి సంతోష్, దాడి అనిల్ కుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై రాజకీయ నాయకుల ఒత్తిడితో నిజమైన మత్స్య రైతులకు ఇబ్బందులు

**- మత్స్య రైతు ఎలవేని సదయ్య**

**సూర్య, వీణవంక**



అధికారులపై రాజకీయ నాయకుల ఒత్తిడితో నిజమైన మత్స్య రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీణవంక మండలం ఇప్పలపల్లి గ్రామ మత్స్య రైతు ఎలవేని సదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2023వ సంవత్సరంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో చేప పిల్లల పంపిణి కోసం టెండర్ వేయగా అప్పటి అధికారుల తప్పిదం వలన మత్స్య రైతు అయిన నాకు అన్యాయం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా అధికారులు నా టెండర్‌ను రద్దు చేయడంతో హైకోర్టును ఆశ్రయించినానని తెలిపారు. హైకోర్టు ఆదేశాలతో తిరిగి నన్ను టెండర్ లో పాల్గొనేందుకు అధికారులు అవకాశం ఇచ్చారని, మళ్లీ అలాంటి తప్పిదమే ప్రస్తుతం టెండర్‌లో జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉండాలని ముందస్తుగా కోరుతున్నామని అన్నారు. రాజకీయలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా టెండర్ ప్రక్రియ కొనసాగేలా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో అప్పటి అధికారులు చేసిన తప్పిదం వలన ఇప్పటికి నిజమైన మత్స్య రైతులకు బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన విజిలెన్స్ దర్యాప్తును వేగవంతం చేసి టెండర్ ప్రక్రియలో తప్పిదం చేసిన అధికారులు, కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని నిజమైన మత్స్య రైతులకు బిల్లులు చెల్లించి న్యాయం చేయాలని కోరారు.

## ప్రజ్ఞా వికాస్ రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలో వివేకానంద విద్యానికేతన్ విద్యార్థికి ద్వితీయ బహుమతి

**సూర్య కరీంనగర్ టౌన్**



భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థి జి. దేవా ప్రజ్ఞ వికాస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ బహుమతి సొంతం చేసుకుని సత్తా చాటాడు.ఆగస్టు నెలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహు మతి కైవసం చేసుకొని, రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలకు అర్హత సాధించి, ద్వితీయ స్థానం సాధించాడు .ఈ సందర్భంగా విద్యార్థి జి దేవాను విద్యాసంస్థల చైర్మన్ సౌగాని కొమురయ్య అభినందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థి జి. దేవా ప్రజ్ఞా వికాస్ వారు ముచ్చింతల్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో ద్వితీయ బహుమతిని సాధించి శ్రీ చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం మాకు చాలా గర్వకారణం అన్నారు.విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ వారికి అందివచ్చినటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా,చక్కని శిక్షణను అందించి పోటీలకు పంపడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోవిద్యార్థి పేరెంట్స్, పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రీ,వైస్ ప్రిన్సిపాల్ సాగర్, ఏవో తుంగాని సంపత్,ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత సామాజిక సేవలో ముందు ఉండాలి

**సూర్య కొత్తపల్లి**

యువత సామాజిక సేవలో ముందు ఉండాలని కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ అను మల్ల చంద్ర మౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద స్పూర్తి తో ముందుకు వెళ్ళి అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు.ఆయన వెంట అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సన్మానం

**సూర్య గంభీరావుపేట**



వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి గంభీరావపేట మండలం సముద్రాలింగపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా శాలువాలతో సన్మానం చేసి నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మ న్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు అంతా కలిసి పనిచేస్తూ ఎల్లవేళలా రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారం అయ్యేలా కృషి చేయాల న్నారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ కోమ్మేరి శెట్టి విజయ తిరుపతి, వైస్ చెర్మన్ పాతూరి అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, మాజి ఎంపీటీసీ పర్శరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడిన కానిస్టేబుల్

**సూర్య ముస్తాబాద్**



మద్దికుంట గ్రామానికి చెందిన నరేందర్ అనే వ్యక్తి క్రిమి సంహారక మందు సేవించి చింత చెట్టు కింద పడుకున్న వ్యక్తిని ముస్తాబాద్ కానిస్టేబుల్ రాజశేఖర్ ప్రాణాపాయ స్థితిలో వున్న వ్యక్తిని స్థానిక పీపుల్స్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఎవరైనా ఆపదలో వుంటే వారిని రక్షించే బాధ్యత మన పైన,ఎవరైనా సహాయము చేసి రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపైనా వుందని తెలియజేశారు.

## కవి సబ్బని హస్తమయం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా సాహితీ సమితి సభ్యులు, సహాయ కార్యదర్శి సబ్బని బాలయ్య ఆకస్మిక మరణం సాహితీ సమితికి తీరనిలోటని అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జనపాల శంకరయ్య,వెంగళ లక్ష్మణ్‌లు అన్నారు. వారి మరణం తీరని లోటని, కవిత్వం ముక్కు సూటిగా సరైన పదాలను వాడుతూ ముందుకు సాగే సున్నిత మనస్తత్వం కలిగిన కవి అని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు పోరండ్ల మురళీధర్,సహాధ్యక్షులు కోడం నారాయణ,బూర దేవానందం,ఆడెపు లక్ష్మణ్, గుండెల్లి వంశీ,అంకారపు రవి,కొక్కుల రాజేశం తదితరులు నివాళులర్పించారు.

## పలు షాపులలో దొంగతనాలు

**సూర్య, వీణవంక**



ఆదివారం గుర్తుతెలియని దుండగులు పలు షాపులలోకి చొరబడి దొంగతనాలు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం వీణవంకలోని నర్సింగాపూర్ రోడ్‌లో గల నల్ల పోచమ్మ వైన్‌షాప్‌లో గుర్తు తెలియని దొంగలు బ్రాండ్ షాపు వెనుక నుండి చొరబడి మద్యం బాటిళ్లు, బ్రాండీ షాప్‌లో గల సీసీ కెమెరాలు డిబిఆర్‌ను, బ్రాండీ షాపు పక్కనే గల శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్ ఐరన్ అండ్ హార్డ్ వేర్ దుకాణంలో దాని ముందు షట్టర్లు లేపి లోపలికి ప్రవేశించి సీసీ కెమెరాలు కట్‌చేసి డివిఆర్‌ను దొంగలించారని, సుమారుగా రెండు లక్షల వరకు చోరీకి గురైందని అలాగే 16 సీసీ కెమెరాలు కూడా దొంగలు ఎత్తుకెళ్లారని తెలిపారు. బ్రాండీ షాప్ యజమాని దాసం రఘుపతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆచూకీ కోసం పిర్యాదు

**- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



సిరిసిల్ల నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ గత కొంతకాలంగా కనిపించడం లేదని గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌లో బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఫిర్యాదు చేశాడు.ప్రజలు ఓటు వేసి గెలిపించగా పత్తా లేకుండా పోయారని ఆయన ఆచూకీ కనుగొనాలని కోరారు. రాజకీయంగా జన్మనిచ్చిన సిరిసిల్ల గడ్డను గాలికి వదిలేసి గత కొద్ది నెలలుగా ప్రజలు నియోజకవర్గంలో అనేక సమస్యలతో సతమతమవుతుంటే కేటీఆర్ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, గంభీరావుపేట-లింగన్నపేట మూడు జిల్లాలకు ప్రధాన రహదారి అయిన మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి మంజూరు చేసి, ఉన్న లో లెవెల్ వంతెనను అక్రమంగా కూల్చివేసి కాంట్రాక్టర్ అధికారులు కుమ్మక్కై సలాకను అమ్ముకుని, తాత్కాలిక మట్టి రోడ్డు వర్షాలకు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని సదరు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని, ఎమ్మెల్యే కేటీఆర్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఎస్సై శివకుమార్ కు ఫిర్యాదు పత్రం కోడె రమేష్ అందజేశారు.

## బోగే రాజారాం సంతాప సభను విజయవంతం చేయండి

**సూర్య మంథని**

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు స్వర్గీయ బోగే రాజారాం మూడవ వర్ధంతి సభను ఈనెల 25న మంథని అంబేద్కర్ భవనంలో జరుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం తెలిపారు. ఈ సంతాప కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు జేబీ రాజు, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ ఐలయ్య, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, తెలంగాణ పరిశ్రమల శాఖ డైరెక్టర్ వెంకయ్య లతో పాటు దళిత సంఘాల ఉద్యమకారులు హాజరవుతారని వారు తెలిపారు. కావున రాజారాం అభిమానులు అంబేద్కరిస్టులు, దళిత సంఘాల ఉద్యమకారులు, ప్రజా ప్రతినిధులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నక్క రవి, డివిజన్ అధ్యక్షులు రామగిరి కుమార్, మండల అధ్యక్షులు జంజర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కన్నూరి రవి, నాయకులు నూకల బానయ్య, అప్పాల పోచ మల్లయ్య, ఆర్ల జ్ఞానేందర్, ఐఆర్వి రాజు, బోగే రాజనర్సు, బోగే తిరుపతి, ఎడ్ల కిష్టయ్య సింగారపు కిష్టయ్యలు పాల్గొన్నారు.

## వాతావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం ఎంతో అవసరం

**సూర్య, సెంటినరీ కాలనీ**



వాతావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం ఎంతో అవసరమని ఆర్జీ-2 అఫిషియేటింగ్ జీఎం ఏ.నెహ్రూ అన్నారు. స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0 లో భాగంగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆదేశాల మేరకు ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్ట్ డంపు యార్డు పైన మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఫిషియేటింగ్ జీఎం ఏ.నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలంటే మొక్కల పెంపకం ఎంతో అవసరమని, సింగరేణి యాజమాన్యం విరివిగా మొక్కలు నాటి సంరక్షిస్తుందని అన్నారు. స్వచ్ఛత ప్రత్యేక కార్యక్రమం 4.0లో భాగంగా వివిధ రకాల 5 వేల మొక్కలను నాటడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్. సంతోష్ కుమార్, సిఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ నర్సిమ్ములు, ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, ఓసీపీ-3 మేనేజర్ భారత్ కుమార్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణుగోపాల్, ఓసీపీ-3 పర్యావరణ అధికారి వేణు, ఫారెస్ట్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఓసీపీ-3 ఫిట్ సెక్రటరీ ఇజ్జ రాజయ్య మరియు సంక్షేమాధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని సీఎం ఈవై చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. సోమవారం కేశవపట్నం రైతు వేదికలో వీటిని పంపిణీ చేశారు దాదాపు 37 మంది లబ్ధిదారులకు ఈ చెక్కులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు కార్యకర్తలు లబ్ధిదారులు రైతులు పాల్గొన్నారు.

# ఉనికి కోసం కొన్ని కార్మిక సంఘాలు అబద్ధపు ప్రచారం

## - ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఉనికి కోసం కొన్ని కార్మిక సంఘాలు అబద్ధపు ప్రచారం నిర్వహిస్తున్నాయని ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవిరావు అన్నారు. ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ వెంకట్ స్వామి ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డి అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ గేట్ మీటింగ్‌లో డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్ లు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. లాభాల వాటా పంపిన విషయంలో కొన్ని కార్మిక సంఘాలు వాళ్ల ఉనికి కోసం ఏదో ఒకటి మాట్లాడి కార్మికుల్లో గందంగోళం సృష్టించి ఉనికి చాటుకోవాలనే ప్రయత్నంలో ఏఐటీయూసీ ని బదనాం చేయాలని లేనిపోని విషయాలను కార్మికులకు చెప్పడం జరుగుతుందని అన్నారు. లాభాలు మొట్ట మొదటిసారిగా సింగరేణిలో పుట్టించిన ఘనత ఏఐటీయూసీదని, అది కేవిల్ మహేంద్ర కృషితో వచ్చిందని



అన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు దానిని ఏ ప్రభుత్వం ఉన్న, ఏ యూనియన్ ఉన్న వాళ్లు ఒకటి రెండు శాతం పెంచుకుంటూ ఈ రోజు 33 శాతం వరకు కార్మికులకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కసారి కూడా కార్మిక నాయకునితో మాట్లాడి లాభాల వాటా ప్రకటించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం యూనియన్లతో మాట్లాడి ప్రకటించడం వలన జీర్ణించుకోలేని సంఘాలు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని అన్నారు. ఎప్పుడు కానీ లాభాల వాటా స్థూల లాభాల నుండి కాకుండా నికర లాభాల నుండి మాత్రమే ప్రకటిస్తారని, ఈ సారి గత ప్రభుత్వం లాగా కాకుండా పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశంతో స్థూల లాభం ప్రకటిస్తూ కంపెనీ కార్మికుల వెల్ఫేర్ కోసం, ఇన్వెస్ట్మెంట్ కోసం, ప్రతి సంవత్సరం లాగానే కొంత పక్కన పెట్టి నికర లాభాలను ప్రకటించడం వలన బాగా చదువుకున్నమని కొంతమంది పనికిరాని సంఘాలు వారి ఉనికి కోసం కార్మికులను పక్క దోవ పట్టించే ప్రయత్నం లో గందరగోళం సృష్టించడానికి తయారు అయ్యారన్నారు. ఏఐటీయూసీ యూనియన్ ని బదనాం చేయడానికి రూ.4701 కోట్ల లాభాలు వస్తే రూ.2412 కోట్లు ఏ విధంగా ప్రకటించి 796 కోట్ల రూపాయల్ని కార్మికులకు లాభాలు పంచుతారు అని దుష్ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అమర కొండ పోచం, దొంతుల శ్రీనివాస్, ఎం వెంకటేశ్వర్లు, అనపర్తి రాజయ్య, నరేష్, లక్ష్మణ్, రామ్మూర్తి, సదానందం, పోలు కనకయ్య ఏఐటీయూసీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

## - ఏపిఎ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్‌లకు కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులను ఇటీవల జారీ చేయడం జరిగింది. అందులో 54 మంది అభ్యర్థులకు మరియు ఇటీవల జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ పోస్టుల ఖాళీలకు అంతర్గత అభ్యర్థులకు నిర్వహించినటువంటి నియామక పరీక్షలో ఎంపికైన 8 మంది అభ్యర్థులకు స్థానిక ఎం.వి.టి.సి.లో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు శిక్షణ ఉత్తర్వులను ఇవ్వడం



జరిగింది. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చేటటువంటి శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, ఉద్యోగంలో చేరిన తర్వాత క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని అన్నారు. అంతేకాకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలకు తావివ్వకుండా అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో విధులు నిర్వహించాలని, ఎం.వి.టీ.సి శిక్షణ పూర్తయిన వెంటనే ఇచ్చిన గడువులోపు విధులలో చేరాలని అన్నారు. సింగరేణి సంస్థ లో ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించడానికి ప్రస్తుతం చాలా అవకాశాలు ఉన్నందున, దానిని సద్వినియోగం చేసుకొని పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసమే కాకుండా వారి కుటుంబ సభ్యుల కోసం కూడా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. కావున ప్రతి ఉద్యోగి సింగరేణి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. తదుపరి జి.ఎం.కార్యాలయంనందు నిర్వహించిన కార్యక్రమంలో ఒక అభ్యర్థికి కారుణ్య నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం బి.సత్యనారాయణ, ఎంవిటిసి మేనేజర్ మల్లన్న, డివై పిఎం గుర్రం శ్రీహరి, డి.ఎస్.ఇ. శ్రీనివాస్, బోధకుడు వీరన్న, పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ కళాశాల వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచాలి

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్

**సూర్య కరీంనగర్ టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియం ప్రజావాణిలో వినతి పత్రం అడిషనల్ కలెక్టర్‌కి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నందువలన అనేకమంది విద్యార్థులు చుట్టుప్రక్కల మారుమూల ప్రాంతం నుండి చదువుకోవడానికి వస్తున్నారు వారికి కావున ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు వసతి గృహాలనీ ఏర్పాటు చేసి వారికి వసతి కల్పించాలని కోరారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని వారిని కోరడం జరిగింది, జిల్లావ్యాప్తంగా అరకొర వసతులతో విద్యార్థులు కాలాన్ని వెళ్లదీసే పరిస్థితి నెలకొంది అని ,వారికి మెరుగైన సౌకర్యం అందించే విధంగా అధికార యంత్రాంగం అందుబాటులో ఉండి పనిచేయాలని వారు అన్నారు. ప్రధాన సమస్యగా విద్యార్థులకు వసతి సౌకర్యం లేనందువలన ఇంటికి వెనుదిరిగాల్సిన పరిస్థితి నెలకొందని కావున అధికార యంత్రాంగం దీనిపైన హాస్టల్లో సీట్ల సంఖ్యను పెంచి,విద్యార్థులకు వసతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిప్పరపురోహిత్, దుర్గం భోగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రొంపికుంటలో సిసి కెమెరాల ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పుర్ మండలం రొంపికుంట గ్రామంలో ఎస్ఐ కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్క సీసీ కెమెరా వంద మంది తో సమానమని అన్నారు. ఎలాంటి అరాచకాలు జరుగకుండా సీసీ కెమెరాలు పర్యవేక్షిస్థాయని తెలిపారు.

# ఆర్.జి -3 ఏరియా లో పర్యటించిన జీ.ఎం.(సి.హెచ్.పి)

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ కార్పొరేట్ సి.హెచ్.పి.ల విభాగం జనరల్ మేనేజర్ తిరుమలరావు సోమవారం రామగుండం-3 ఏరియాలో పర్యటించారు. సి.హెచ్.పి.ల విభాగం జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా రామగుం డం-3 ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.ఎం. కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు వారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజే శారు. అనంతరం రామగుండం-3 ఏరియాలోని సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏరియాలోని సి.హెచ్.పి ద్వారా జరుగు తున్న బొగ్గు రవాణా వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిం చిన బొగ్గు రవాణా లక్ష్యాన్ని భద్రతతో సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జిఎం గుంజపడుగు రఘుపతి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని పరిశీలించిన టూరిజం ఏఈ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు, ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని కరీంనగర్ టూరిజం ఏఈ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నాయకులతో కలిసి ఏఈ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్, నాయకులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఆలయంలో మెట్ల వెంబడి రేలింగ్, పిల్లలు ఆడుకునేందుకు గార్డెన్, కళ్యాణ మండపం, ఎంట్రన్స్ కమాన్, మెట్లకు మరమ్మత్తులతో పాటు పలు అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఆలయంలో చేపట్టే అభివృద్ధి పనుల నివేదికను సిద్ధం చేసి ఉన్నత అధికారుల త్వరలోనే అందజేసి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ కొమురె శంకర్ లక్ష్మీ నరసింహ స్వామివారి మెమొంటోను టూరిజం ఏఈ జీవన్ రెడ్డి కి అందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, సామ మోహన్ రెడ్డి, మాడిశెట్టి అభిలాష్, గుగ్గిళ్ళ వెంకటేశం, తర్రె లింగం, దాసరి గంగారాజం, చిట్టిపాక మల్లయ్య, చెలుకల శ్రీకాంత్, పరంకుశం అచ్యుత్, ఇప్ప మల్లేశం, పరంధాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టం పందుల పాలు

**సూర్య కోనరావుపేట**



పంటలపై అడవి పందులు దండయాత్ర చేస్తున్నాయి.గుంపు గుంపులుగా చేరి పంటలను ధ్వంసం చేస్తున్నాయి.కొద్దీ రోజులైతే పంట చేతికి వస్తుందని ఎదురుచూస్తున్న రైతన్నలకు పందులు కన్నీరు మిగులుస్తున్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిమ్మపల్లి లో మారుపాక లింగయ్య అనే రైతుకు చెందిన వరి చేనును ఆదివారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేసాయి.లింగయ్య రెండు ఎకరాల వరి చేనును సాగు చేయగా చేతికి వచ్చిన పంటను అడవి పందులు ధ్వంసం చేసి తీవ్ర నష్టాన్ని మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశాడు. గ్రామాల్లో పర్యటిస్తున్న అటవీశాఖ అధికారులు వాటి నివారణకు ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. పందులు దాడులు తగ్గేలా తగిన చర్యలు తీసుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు.

# కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి దేవీ నవరాత్రులకు ఆహ్వానించిన కౌన్సిలర్

**సూర్య- కోరుట్ల**



కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్‌ను సోమవారం మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ కరీంనగర్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, కోరుట్ల పట్టణంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వద్ద జరిగే శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఆయన వెంట ఆలయ కమిటీ సభ్యులు నాయకులు ఉన్నారు.

# ఈ నెల 26న జిల్లా ఫుట్ బాల్ ఎంపిక పోటీలు

**సూర్య జగిత్యాల అర్బన్**

ఈ నెల 26న జగిత్యాలలోని వివేకానంద మిని స్టేడియంలో జిల్లాస్థాయి అండర్ 14, అండర్17బాల బాలికల ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి బి. జగన్మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు 26న ఉదయం 9గంటలకు ఎలిజిబులిటీ ఫారాలతోరిపోర్ట్ చేయగలరని కార్యదర్శి లక్ష్మి రామ్ నాయక్ తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి

**సూర్య, రాయికల్**



మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన ఎట్టం మల్లేష్ అనే యాదవ పాడి రైతుకు చెందిన నాలుగు గొర్రెలు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందాయి.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి దినచర్యలో భాగంగా తన గొర్రెలను గ్రామ శివారుకు తీసుకెల్లి, మేపుతుండగా విద్యుత్ తీగలు తెగిపడి ఉండడంతో అట్టి విద్యుత్ తీగలు అంటుకొని, విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే 4 గొర్రెలు మృతి చెందాయి.దాదాపు 60,000 వేలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని,తమను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని పాడి రైతు సంబంధిత అధికారులను,ప్రభుత్వాన్ని కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**



**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తూ, పర్యావరణాన్ని కాపాడుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం-3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సెంటినరీ కాలనీలో గల సింగరేణి పార్క్ లో సోమవారం నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 16వ తేదీ నుంచి అక్టోబర్ 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా ఈ పార్క్ లో వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు కలిసి సుమారుగా 75 వివిధ రకాల పండ్ల మొక్కలను నాటారన్నారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా వివిధ గనులు, విభాగాలలోని కార్యాలయాలు, నివాస ప్రదేశాలతో పాటు పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జిఎం గుంజ పడుగు రఘుపతి, ఫైనాన్స్ విభాగం ఎజిఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి పి.రాజా రెడ్డి, అధికారులు జె.రాజశేఖర్, బి.వి.సత్యనారాయణ, ఐలయ్య, రాజేంద్రప్రసాద్, కళ్యాణ్, ఆర్.రాజేశ్వరి, గుర్రం శ్రీహరి, పి.రాజేశం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వివేకానందలో టాస్క్ ఆధ్వర్యంలో ట్యాలీ

**సూర్య కరీంనగర్ టౌన్**



జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ & పీజీ కళాశాలలో తెలంగాణ అకా డమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో బి.కాం, బి.బి.ఎ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ట్యాలీ-జి.ఎస్.టీపై మూడు రోజు లపాటు శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు డా.సి.హెచ్.శ్రీనివాస్ తెలి పారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.సి. హెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నేటి పోటీ ప్రపంచంలో కంప్యూ టరైజ్డ్ అకౌంటింగ్‌తో పాటు ట్యాలీ- జి.ఎస్.టీ పై పట్టు సాధించినట్లయితే, ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీలలో మంచి ఉద్యోగాలను సాధించగలమ ని సూచించారు. టాస్క్ ట్రైనింగ్ శిక్షకుడు రామకృష్ణ మాట్లాడుతూ అకౌం టింగ్‌లో వచ్చే నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా, ప్రతి విద్యార్థీ తనను తాను మెరుగుపరుచుకుంటే ఉద్యోగం సాధించడం సులువని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.సి.హెచ్. శ్రీనివాస్, టి.పి.ఓ డాక్టర్.మహమ్మద్ అబ్దుల్ సలీం, ఏ.సి.ఓ బండి సంపత్ కుమార్, ఏ.వో బండి శ్రవణ్ కుమార్, బి.రామేశ్వరరావు, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పబ్లిక్ టాయిలెట్స్‌నీ శుభ్రపరిచిన ఆటో డ్రైవర్స్

**సూర్య- కోరుట్ల**



స్వచ్ఛతా హి సేవా 2024లో భాగంగాసెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకుమునిసిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్ర మంలో భాగంగా సోమవారం ఆటో యూనియన్ సంఘం లోని 50 మంది సభ్యులు టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ క్యాంపియన్ లో భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు ,పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్, ఆటో యూనియన్ సంఘ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రానికి చెందిన వంగల మహిత ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారికుటుంబ సభ్యులను సోమవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం తెలిపారు అయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి కాంగ్రెస్ నాయకులు అదిరెడ్డి వెల్మ లక్ష్మరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మ్యాక లక్ష్మణ్ వెల్మ కృష్ణ రెడ్డి శనిగారపు తిరుపతి వంశీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం

**- అధ్యక్షుడు గా అనిల్ కుమార్ ఎన్నిక**

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం గ్రామపంచాయతీ కార్యదర్శుల మండల కార్యవర్గాన్ని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు గా కవిత, ప్రధాన కార్య దర్శిగా గంగాధర్,కోశాధికారిగా వేణులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు అనిల్ కుమార్ తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు సంఘం సభ్యులు అభినందించారు.

## పోషణ మాసం సమతుల్య ఆహారం

**సూర్య జగిత్యాల టౌన్**



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల ప్రాజెక్ట్, అర్బన్-2 సెక్టార్, ఉప్పరపేట అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాసం కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిదిగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువల జ్యోతి లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు, కిషోర బాలికలు రక్తహీనత లేకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలని, రోజు ఆహారంలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు ఆకుకూరలు కూరగాయలు పండ్లు పల్లీలు బెల్లం బీట్రూట్ మునగా ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా ఏర్పాటు చేసి తల్లులకు అవగాహన కల్పించారు. ఐరన్ టాబ్లెట్స్ వేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తల్లితండ్రులు ప్రతి నెల తీసుకొచ్చి పిల్లల బరువులు, ఎత్తులు కొలిపించి పిల్లలు బరువు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా లేదా అని అంగన్వాడీ టీచర్ నీ అడిగి తెలుసుకోవాలని అన్నారు. ఒకవేళ లోపపోషణ ఉన్నట్లయితే అంగన్వాడీ కేంద్రములో ఇచ్చే బలామృతం సమతుల్య ఆహారం తినిపించి నార్మల్ కి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సి.డి.పి.ఓ మమత, గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్లు, అయాలు, ఏ.న్.ఎం లు, ఆశలు పాల్గొనడం జరిగింది.

## వ్యవసాయ భూములను పరిశీలించిన వ్యవసాయ అధికారి

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని పలు గ్రామాల లోవరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారి నాగమణి వాతావరణ ఆధారిత సలహాలు సూచనలు రైతులకు తెలియజేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో సుడిదోమ ఉధృతి కనిపించినట్లయితే ఏసి ఫేట్ 1.5 గ్రా లేదా డైనోటెఫ్యూరాన్ 0.4 గ్రా మందును లీటర్ నీటిలో కలిపి కాండం తడిచే విధంగా పిచికారి చేయాలని వ్యవసాయ శాఖ అధికారి నాగమణి, తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఫెమీన, నరేష్, శ్రీ హరి, రాఘవేంద్ర, రైతులు పాల్గొన్నారు.



## బాలుడు మృతికి కారకుడైన వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య వీణవంక**

వీణవంక మండలం బొంతుపల్లి గ్రామస్తుడైన జూనుతుల మనోహర్ రెడ్డి ట్రాక్టర్ అజాగ్రత్తగా అతివేగంగా నడిపి బొల్తాపడేయగా,అందులో ప్రయాణిస్తున్న జునూతుల రాజేశ్వర్ రెడ్డి(9)దెబ్బలు తగిలి అక్కడికక్కడే చనిపోగా, జున్నుతుల శ్రీనివాస్ రెడ్డి, జునూతల రాజేశ్వరమ్మ, చదువు శ్రీనివాస్ రెడ్డి, చదువు వీరారెడ్డిలకు గాయాలు కాగా,మృతుడు తండ్రి శంకర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, నేరస్తుడిని కోర్టులో ప్రవేశపెట్టినారు.సోమవారం హుజురాబాద్ మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ నేరస్తుడైన జునూతుల మనోహర్ రెడ్డికి 19నెలలు జైలు శిక్ష, 6,500 జరిమానా విధించినారు. ఇట్టి కేసును నిబద్దతో పనిచేసే శిక్షపడేలా,చేసిన కోర్టు హెడ్ కానిస్టేబుల్ పంతంగి శ్రీనివాసులు, ఎస్సై వీణవంక తోట తిరుపతి , జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్, హుజురాబాద్ ఏసిపి, సిహెచ్. శ్రీనివాసు జిలు అభినందించినారు.

## బాధితునికి పరామర్శ

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త కొరిమి వెంకటస్వామి ఇటీవల ప్రమాదవశాత్తు ఇంట్లో కాలుజారి ప్రమాదానికి గురైనాడు ఈ విషయాన్ని తెలుసుకున్న పద్మశాలి సంఘం జిల్లా నాయకుడు సావమాల మార్కండేయ, వెంకటస్వామి గృహం నందు వచ్చి పరామర్శించారు ఆయన ఎడమ కాలు తీవ్ర గాయాల వివరాలను తెలుసుకొని పరామర్శించారు ఈ కార్యక్రమంలో బుర్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీలో తెలంగాణ దేశానికి ఆదర్శం

**- డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం మండల కేంద్రంలో రైతు వేదికలో విలేకరుల సమావేశం సోమవారం నాడు జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ఉందని ఆయన చెప్పారు ఇంకా అక్కడక్కడ రేషన్ కార్డు, మీ సేవలలో సాఫ్ట్వేర్ కారణాలవల్ల ఇంకా కొందరికి రేషన్ కార్డులు ఇవ్వాల్సి ఉందని ఆయన వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాతనే సమస్యలను వెంట వెంటనే పరిష్కరిస్తున్నామని ఆయన చెప్పారు ప్రతిపక్ష పార్టీలు ప్రతిరోజు దుమ్మెత్తి పోస్తున్నాయని వాళ్లకు ఏది పసలేదని ఆయన విమర్శించారు గత పది సంవత్సరాలుగా ఏమి చేయలేదని బిఆర్ఎస్ పై ఆయన మండిపడ్డారు. రైతుల గురించి ఏమాత్రం అవగాహన లేని బిఆర్ఎస్ పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, దేవాలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగూరి సదానందం, జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళలు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కొండాపూర్ గ్రా మంలో ఈ నెల 17నుండి అక్టో బర్2 గాంధీ జయంతి వరకు నిర్వహించే స్వచ్ఛతహి సేవ కార్య క్రమంలో భాగంగా గ్రామంలోని డీ పీ ఈ పి పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. బాలు రకు క్రికెట్ టోర్నమెంట్,బాలికలకు కోకో ఆటలు ఆడించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎస్ డీ ఇసాక్ లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య కోరుట్ల రూరల్**

లయన్స్ క్లబ్ ఆఫ్ అయిలా పూర్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజ న్యంతో ఐలాపూర్ గ్రామంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి ఆపరేషన్ అవసరం ఉన్న వ్యక్తుల సమాచారం సేకరించి ఉచితంగా రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్, నిర్వహిస్తామని లయన్స్బ ఆఫ్ అలా పూర్ సభ్యులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వారు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ అయిలాపూర్ అధ్యక్షులు నగునూరి గంగాధర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి దీకొండ రాజ నర్సయ్య గౌడ్, ట్రెజరరీ, మాసుల అశోక్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు ఎన్ఆర్ఐ నిమిషకవి నవీన్,కటకం గణేష్ ,నాగ చంద్రప్రకాష్, విశాల్ తదితరులు ఉన్నారు.

## డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన సదస్సు

**సూర్య జగిత్యాల అర్బన్**

జగిత్యాల పట్టణంలోని ఎస్ ఎస్ వి డిగ్రీ కళాశాల లో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఐటిఎం బి స్కూల్ వారి ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్ ఆవశ్యకతను, ఉద్యోగ అవకాశాలను,ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సెమినార్స్ అందించడం ద్వారా డిగ్రీ ఫైనల్ ఇయర్ పూర్తి చేయగానే వారి లక్ష్యం ఉద్యోగ సాధనపై ఉండాలని డాక్టర్ కృష్ణమోహన్రావు, ఐటీఎం బి స్కూల్ మేనేజర్ తెలిపారు.